మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :158 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 04-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## తెలంగాణలో త్వరలో నూతన ఎనర్జీ పాలసీ.



నమస్తే హైదరాబాద్ : త్వరలో నూతన ఎనర్జీ పాలసీని తీసుకు వచ్చేందుకు తెలంగాణ సర్కారు సన్నాహాలు చేస్తోంది. నూతన ఎనర్జీ పాలసీతో అన్ని వర్గాలకు ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన జరుగుతోంది. ఇందుకోసం విద్యుత్ రంగంలో నిష్ణాతులు మేధావులు ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు.నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో 35 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన వైటీపీఎస్ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు సందర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్ కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు. ప్లాంట్ ను సందర్శించిన మంత్రులు పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్ ను మంత్రులు ప్రారంభించారు. ఇప్పటికే రెండవ యూనిట్‌ను సెప్టెంబర్ 11న సింక్రనైజేషన్‌ను ప్రారంభించారు. త్వరలో ఎనర్జీ పాలసీని తీసుకు రానున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నూతన పాలసీపై అసెంబ్లీలో చర్చిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నట్లు భట్టి వెల్లడించారు. 2034-35 నాటికి రాష్ట్రంలో 31,809 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌కు అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పాదకతను పెంచుతామని చెప్పారు. రాష్ట్ర అవసరాలకు కొరత లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తామని అన్నారు.గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తికి సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని భట్టి తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా 2025 మార్చి నాటికి పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని అన్నారు.

## ఇదేం వికృతానందం..



నమస్తే హైదరాబాద్ : దీపావళి పండుగను ప్రజలంతా ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. దేశ్యవాప్తంగా సంబరాలు ముగిశాయి. పటాసులు కాల్చుతూ, స్వీట్స్ పంచుకుంటూ సరదాగా గడిపారు. అయితే సంతోషాలను పంచే దీపావళి రోజు కొందరు యువకులు మాత్రం పిచ్చిగా ప్రవర్చించారు. తమ ప్రాణాల మీదికి తెచ్చుకోవడంతో పాటు పక్కవారికి కూడా ఇబ్బందులు పెట్టారు.దీపావళి పండుగ రోజున రాత్రి హైదరాబాద్ హైటెక్ సిటీ రోడ్లపైకి కొందరు యువకులు బైక్‌లో చేరుకున్నారు. అంతటితో ఆగకుండా బైక్‌లపై బాణాసంచాలను కాలుస్తూ, రకరకాల వ్యాసాలు చేశారు. దీనంతటినీ అక్కడే ఉన్న కొందరు స్మార్ట్ ఫోన్‌లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు దీంతో ఈ వీడయోలు కాస్త నెట్టింట ట్రెండ్ అవ్వడం మొదలుపెట్టాయి. దీంతో ఈ వీడియోను తాజాగా ఆర్టీసీ ఎండీ సజ్జానర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టు.



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు మరో శుభవార్త వినిపించింది రేవంత్ రెడ్డి సర్కార్. తెలంగాణలో ఇప్పటికే హైదరాబాద్‌లో బేగంపేట విమానాశ్రయంతో పాటు, శంషాబాద్‌లో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ఉండగా.. ఇప్పటివరకు మరో ఎయిర్ పోర్టు అందుబాటులోకి రాలేదు. అయితే.. త్వరలోనే ఇంకో విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయాన్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

1980 నుంచి నిద్రాణస్థితిలో ఉన్న మమునూరు విమానాశ్రయాన్ని అందుబాటులో తీసుకొచ్చి.. త్వరలో ప్రాంతీయ విమానాల రాకపోకలను సాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోచిస్తున్నట్టు సమాచారం. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సుమారు 170 కి.మీ దూరంలో ఉన్న మమునూరు.. ప్రాంతీయ కనెక్టివిటీ స్కీమ్ (%=జూ%-ఉ డాన్) కింద సేవలందించేందుకు తెలంగాణలోని ఆరు ప్రతిపాదిత విమానాశ్రయాలలో మొదటిది. ఇప్పటికే.. 700 ఎకరాలను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ూూ×%) సిద్ధం చేసింది. 2024 చివరి నాటికి అందుబాటులోకి వస్తుందని అంతా ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలోనే.. మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు సర్వాత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

వరంగల్‌లో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి.. అనంతర్ మీడియాతో మాట్లాడారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామన్నారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామన్నారు. అయితే, జలాశయానికి సంబంధించిన వివరాలను అధికారులను అడగ్గా సరిగా స్పందించకపోవటంతో.. మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే.. తెలంగాణ రాష్ట్ర రెండో రాజధాని గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. మరోవైపు వరంగల్ నగరంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి పరిశీలించారు. త్వరలోనే నగరంలోని కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.

## రేషన్ కార్డుదారులందరికీ భారీ శుభవార్త..




నేమస్తే హైదరాబాద్ : ంషన్ కార్డు ఉన్నవాళ్లందరికీ రేవంత్ రెడ్డి సర్కార్ భారీ శుభవార్త వినిపించింది. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి.. సన్న బియ్యం ఇవ్వనున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన హామీ అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరంలో.. సంక్రాంతి పండగ తర్వాత రేషన్ కార్డులు ఉన్న వాళ్లందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే.. మొన్నటివరకు జనవరి నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తామంటూ చెప్పుకొచ్చిన ప్రభుత్వ పెద్దలు.. ఇప్పుడు సక్రాంతి తర్వాత ఇస్తామని స్పష్టమైన ప్రకటన చేయటంతో.. పేదల్లో సంతోషం నెలకొంది.

అయితే.. సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శుంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఈ వానాకాలం 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందని.. రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికమని పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ క్రమంలోనే.. సన్నబియ్యం పంపిణీపై క్లారిటీ ఇచ్చారు మంత్రి ఉత్తమ్. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30.50 లక్షల రేషన్ కార్డు దారులకు ఉచితంగా ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందించనున్నట్టు తెలిపారు. ఈ సన్న బియ్యాన్ని జనవరి 2025 నుంచి రేషన్ షాపుల్లో పంపిణీ చేయనున్నట్టు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో మరో ఎన్నికల సంబురం..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం ఫిక్సయినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన మంత్రి పొంగులేటి.. ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. డిసెంబర్ నెలలోనే సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్టు పొంగులేటి స్పష్టం చేశారు. 2025 జనవరి నెలలో, సంక్రాతి నాటికి గ్రామాలకు కొత్త సర్పంచ్‌లు వస్తారని చెప్పుకొచ్చారు.2024, ఫిబ్రవరి నెలతోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం గ్రామాల్లో ఇంఛార్జీల పాలన నడుస్తుంది. అయితే.. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన కొన్ని రోజులకే ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావించినా.. రిజర్వేషన్ల విషయం నెలకొన్న గందరగోళంతో ఎన్నికలు వాయిదాపడుతూ వస్తున్నాయి. అయితే.. రాష్ట్రవ్యాప్తంగా కులగణన నిర్వహించి.. కొత్త రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. అయితే.. పలు కారణాల వల్ల కులగణన సాధ్యపడకపోవటంతో.. సర్పంచ్ ఎన్నికలు కూడా ఆలస్యమవుతూ వచ్చాయి. అయితే.. సర్పంచ్ ఎన్నికలు నెలల తరబడి ఆలస్యమవుతుండటంతో.. గత రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఓ దశలో ప్రభుత్వం భావించినట్టు 2లో

## మూసీకి కొనసాగుతున్న వరద

నమస్తే హైదరాబాద్ : కేంద్రం సమీపంలోని మూసీ వాగులో మూడు నెలల నుంచి ప్రవాహం ఆగడంలేదు. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లో వర్షం కురవడంతో మూసీ వాగుకు ప్రవాహం ఎక్కువైంది. మూసీ పరివాహక ప్రాంతంలో వరద పర్చుకొని వస్తుండడంతో జాజిరెడ్డిగూడెం-వంగమర్తి గ్రామాల బ్రిడ్జిపై వెళ్లే ప్రయాణికులు సెల్ఫీలు దిగి వెళ్తున్నారు. మూడు నెలలుగా ప్రవాహం తగ్గకపోవడంతో మూసీ వెనక భాగం మొత్తం నీటితో మునిగిపోయిఉంది. మూసీ వాగు నుంచి రైతులు మోటార్లు తీయడానికి దిగరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. పదేళ్ల నుంచి లేనివిధంగా మూసీ వాగు ప్రవాహిస్తుండడంతో

# తెలంగాణలో మరో ఎన్నికల సంబురం..

తెలుస్తోంది. అయితే.. ఎలాగూ ఆలస్యమైంది.. ఇంకాస్త ఆలస్యమైనా సరే.. కొత్త రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ పెరిగిపోవటంతో.. కులగణన ప్రక్రియను వేగవంతం చేసింది ప్రభుత్వం. కులగణన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు వెళ్లామని ప్రభుత్వం నిర్ణయించుకుని.. ఆ మేరకు కసరత్తు చేసింది. ఈ క్రమంలోనే.. నవంబర్ 6వ తేదీ నుంచి కులగణనను నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ కులగణన ప్రక్రియను నవంబర్ 30తో పూర్తి చేసి.. వీలైనంత త్వరగా తుది నివేదికను సిద్ధం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఆ రిపోర్ట్ ఆధారంగానే స్థానిక ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేసి.. సర్పంచ్ ఎలక్షన్లను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో.. డిసెంబర్ నెల మధ్యలో గానీ.. చివర్లో గానీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. ఇక ఇదే విషయంపై మంత్రి పొంగులేటి ఇచ్చిన ప్రకటన.. ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# మూసీకి కొనసాగుతున్న వరద

రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలుగా వస్తున్న వరదతో స్థానికంగా భూగర్భ జలాలు పెరిగాయి.

## ధర్మసమజ్ పార్టీ మొదటి ప్లీనరీకి బయలుదేరిన నాగారం మండల నాయకులు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 2) ఈరోజు హైదరాబాదులోని ఆదిబట్లలో జరుగుతున్న ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల (మొదటి ప్లీనరీ)మహా సమ్మేళనానికి ఆదివారం నాగారం మండలం నుండి ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్, కో కన్వీనర్ లు పేరాల పెద్ద శ్రీనివాస్ ,పేరాల వీరేష్ , చిప్పలపల్లి అనుదీప్ ,మందుల సైదులు మండల నాయకులు పేరాల ఈశ్వర్ ,అర్జున్ ,నరేష్, వెంకటేష్ ,దానయ్య ,దిలీప్, వీరస్వామి ,వెంకన్న పాల్గొన్నారు.

# 186వ నిత్య పూల మాల కార్యక్రమంలో ఎం ఏ రెహమాన్



ఘట్కేసర్ నవంబర్ 3 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 186 అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఏ రెహమాన్ (కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా)విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.రెహమాన్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామ్య దేశం గా నిలిపిన వ్యక్తి, సామాజిక తత్వవేత్త, బీసీ ఎస్టీ మైనార్టీ మరియు అగ్రవర్ణాల పేదలు అందరూ కలిస్తే బహుజన రాజ్యాధికారం వస్తుందని అంబేద్కర్ తెలియజేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అంబేద్కర్ యువజన సంఘం), మీసాల అరుణ్ కుమార్, కే నర్సింగరావు, బండారి రాందాస్, ఇరీటం శ్రీనివాస్, చల్లాపురం నారాయణ, కే సత్యం, మీసాల రాజేష్ కుమార్, తోక మల్లేష్, బాలనగర్ గణేష్ గౌడ్, ఉపేందర్, విష్ణు, ఏమే ఫారాన్, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిస్తాం

గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 03: కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య స్ఫూర్తితో భారతదేశంలో విప్లవం విజయవంతం కోసం పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ(ఎం.ఎల్) రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ పొట్ల రామ నర్సయ్య గారి స్థూపనిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన 48వ వర్ధంతి సభలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి, చీకటి పాలన కొనసాగిస్తున్న రోజులలో నరహంతక వెంగళరావు హయాంలో కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ను హైదరాబాద్ లోని మార్కెట్ దగ్గర అరెస్టు చేసి, నాటి వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా పాకాల చెరువు దగ్గర చిలకలగుట్ట అడవుల్లో కాల్చి చంపారని అన్నారు.ఆయన మరణించిన ఆయన ఆశయాలు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచాయి అన్నారు. 48 సంవత్సరాలు అయినా నేటికీ ఆయన ఆశయాలు ఫలించలేదని ఆయన ఆశయాలు సాధించడానికి పార్టీ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే, నేడు మోడీ ప్రభుత్వం మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విభజిస్తూ, ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలు తమ సమస్యలపై దృష్టి మరలకుండా చేస్తుందని అన్నారు.కమ్యూనిస్టు పార్టీలు బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. విప్లవం విజయవంతం అవుతుందని అన్నారు.తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే పొట్ల రామనర్సయ్య నిర్మాణానికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు, గడ్డం సదానందం, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య,సీపీఐ జిల్లా నాయకులు ఎల్లంలా యాదగిరి, ఎంసిపిఐ(యు) నియోజక వర్గ అధ్యక్షులు రమేష్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పేర్ల నాగయ్య, సీఐటియు నాయకులు కొమ్ము సోమయ్య,పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక,సహాయ కార్యదర్శి సంతోషి మాత,పిడమర్తి లింగయ్య, సయ్యద్, చిత్తలూరి లింగయ్య, మామిడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని పలు గ్రామాల్లో మరణించిన మృతుల కుటుంబాలను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎర్రబెల్లి ఆదేశాల మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ చిన్నమాదుర్ గ్రామంలో కామిని నర్సింహ స్వామి వారి తల్లిని పరామర్శించిన శ్రీకాంత్ గౌడ్. మాదాపురం గ్రామంలో పందెనబోయిన మల్లేష్, రామరాజుపల్లి గ్రామంలో ఉప్పునూతుల ఆనంద్ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ దేవరుప్పుల గ్రామంలో ఈనాడు రిపోర్టర్ సందీప్ వాళ్ళ నాన్న కొద్దిరోజుల క్రితం తాటిచెట్టు పై నుండి పడి చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి పొందుతుండగా ఆయనని పరామర్శించి ఆరోగ్య



పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ

మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, నాయకులు కోతి ప్రవీణ్, ఎండీ కాశీం, జోగు సోమనర్సయ్య,అలకుంట్ల యాదగిరి, బండి నరసింహులు, మైదం జోగేశ్వర్, మాచర్ల బాబు,కారుపోతుల యాదగిరి, ఐలయ్య,దాట్ల యాకన్న, దశరథ, ఉప్పునూతుల నాగరాజు, తోకల రాజు, వినయ్, రాజు, భారత్, మధు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి మహదేవ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన తోటకూర వజ్రేష్ యాదవ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సాయిబాబా టెంపుల్ దగ్గర చిలుముల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీసాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కొంతమంది దాతల సహాయంతో నిర్మించినటువంటి శ్రీ సాయి మహదేవ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిది గా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ



మేయర్ అమర్ సింగ్ మరియు డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మరియు ఏనుగు సుదర్శన్ రెడ్డి మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,దర్గా దయాకర్ రెడ్డి,కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,సుభాష్ నాయక్,అనంత్ రెడ్డి,మద్ది యుగంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి,వప్పుల అంజిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,బండారి రవీందర్,శ్రీధర్ రెడ్డి,యాసారం మహేష్,బోడిగే కృష్ణ, కుర్ర శ్రీకాంత్ గౌడ్,పెంటయ్య గౌడ్,కో ఆప్షన్ సభ్యులు బోడిగే రాందాస్,మేడిపల్లి వీర ఆంజనేయ స్వామీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,పవన్,సాయి మహదేవ్ కాలనీ అధ్యక్షులు శాంతకుమార్,రమేస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకురాలు శ్రీలత బద్రునాయక్ , దుర్గ,కాలనీ వాసులు,శ్రీ సాయి మహదేవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన హరిదీప్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : పారుపల్లి గ్రామంలో ఈ రోజు మరణించిన తంగేళ్ల యాదగిరి మరణానికి సంతాపం తెలియజేస్తూ పారుపల్లి గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సాయం అందించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్,మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు మరియు బిఆర్ఎస్ నాయకులు కాంసాని రాంరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ, బిజ్జాల సోమరాజు,దుంపల కిషన్ రెడ్డి , చెవ్వ చంద్రయ్య,చేవ్వ వెంకటయ్య,గన్న శ్రీనివాస్ రెడ్డి, లగ్గాని నర్సయ్య, లగ్గాని మల్లేష్,మస్కపురం వెంకటయ్య,బుజ్జోజు వెంకటా చారి,బజ్జోజు మల్లా చారి,భువనగిరి వెంకటేష్,మరియు పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు సెంటర్ల ను ప్రారంభించిన ప్రభుత్వవిప్

నమస్తే హైదరాబాద్ : గుండాల మండలంలోని వెల్మజాల వస్త కొండూరు గుండాల గ్రామాలలో దాన్యం కొనుగోలు సెంటర్లను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించి మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని అన్నారు సంబంధిత ఐకెపి సెంటర్లు సిసి బ్యాంకు వాళ్లు రైతులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తార్పేన్లు టెంట్లు ఇతర అవసరాలు తీర్చి రైతులకు ఇబ్బంది కి గురికాకుండా చూసుకోవాలని అన్నారు ఇందులో ప్రభుత్వం ప్రకటించిన సెంటర్లో ఆయా శాఖలు చెందిన వారు రైతులకు అందుబాటులో ఉండి రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసి రైతులకు మద్దతు ధర వచ్చే అందే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగాల భిక్షం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



ఏలూరు రామ్ రెడ్డి కాంగ్రెస్ గుండాల గ్రామ శాఖ అధ్యక్షుడు అనపర్తి యాదగిరి పొడిచేటి వెంకన్న నూనెముంతల వెంకటేశ్వర్లు నరసయ్య సిసి బ్యాంక్ సీఈఓ నాగయ్య ఎమ్మారై అనసూయ బట్టు కొండలరావు మైస రమేష్ మండల వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సర్వేల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ :
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సర్వేల్ గ్రామపంచాయతీ లో గుజ్జ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సర్వేల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుంభం శ్రీనివాస్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్ర సిబ్బంది సీరియల్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారుల చేతులలో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని కొనుగోలు కేంద్రలలో సిబ్బంది సహకరించి కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అనురాధ, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ దొడ యాదిరెడ్డి, వైస్ చైర్మన్ చేన్నోజు బ్రహ్మాచారి, సంఘ కార్యదర్శి మార్తా శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్లు దూడ నరసింహారెడ్డి, ఎర్ర శ్రీశైలం, మల్లె మంజుల, వస్కుల పద్మ, కేసిరెడ్డి యాదవ రెడ్డి, కొర్ర బిక్కు, తంగేళ్ల సత్తయ్య, గుప్త శ్రీధర్ రెడ్డి, సుర్వి తిరుపతయ్య, పగిళ్ల యాదయ్య, వీరమల్ల లింగయ్య, గుత్త శ్రీధర్ రెడ్డి, కొర్ర బిక్కు, వస్కుల పద్మ, వీరమల్ల లింగయ్య, కర్రంటోత్ పాండు, దోనూరి నర్సిరెడ్డి, సిద్ధగోని దయానందం, వెనుమల దామోదర్ రెడ్డి, ఏర్పుల భగవాన్, ఆలయ చైర్మెన్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ నెంబర్లు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నమస్తే హైదరాబాద్ : విద్యార్థి దశలో మరుపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆత్మీయ సమ్మేళనం ఇప్పటికీ మరువలేనిదని 1992.. 93వ విద్యార్థులు అన్నారు. అల్లాదుర్గం ప్రభుత్వ పాఠశాలలో 1993 లో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని రేణుక మాత ఆలయ ఆవరణలో జరుపుకున్నారు. సందర్భంగా 31 సంవత్సరాల తర్వాత అందరూ ఒక చోటికి చేరుకున్నారు. ఎన్ని సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులకు వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరి ఒకరు ఆత్మీయంగా ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమలు తెలుసుకున్నారు. ఇలాంటి స్నేహితులు ఉండడం అదృష్టమని విద్యార్థులు నెమరు వేసుకున్నారు. సందర్భంగా ఆటపాటలతో పండుగల ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. చిన్ననాటి గురువులను ఘనంగా సత్కరించారు. సమావేశంలో గురువులు మాట్లాడుతూ మంచి




క్రమశిక్షణతో చదువులు నేర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించిన విద్యార్థులను చూస్తే ఎంత ఉత్సాహం వేసిందని వారు గుర్తు చేశారు. మంచి క్రమశిక్షణతో ఉంటే ఎన్నో సాధించవచ్చని వారు సూచించారు. కార్యక్రమంలో ఆనాటి గురువులు చెట్టయ్య, సుధాకర్, రుద్రప్ప, రమేష్, శంకరయ్య, రామ్ రెడ్డి, రమణ, తో పాటు ఆనాటి పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 82వ నిత్య పూల మాల కార్యక్రమంలో పాల్గొన్న సారా కుమార్




ఘట్కేసర్ నవంబర్ 3 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని సర్దార్ సర్వాయి పాపన్న 82వ నిత్య పూల మాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సారా కుమార్ గౌడ్ ( నూతన గౌడ సంఘం తెలంగాణ స్టేట్ సెక్రెటరీ, సర్దార్ సర్వాయి పాపన్న సేన తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ) చేతుల మీదగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆనంద్ గౌడ్ సారా కుమార్ నీ శాలువా తో సత్కరించారు.

సారా కుమార్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శమని, తాను చేసిన పనులు అన్ని అందరికీ ఆదర్శమని, గౌడ్ రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని, సాధించేవరకు పోరాడుతూ ఉండాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, గౌడ సంఘం, కౌండిన్య యువజన సంఘం సభ్యులు లగ్గొని రమేష్ (గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు), వెంకట్రావు గౌడ్, పల్లె మధు గౌడ్, ఆంజనేయులు గౌడ్, బండ్లగూడ కిషోర్ కుమార్ గౌడ్, లగ్గొని మధు గౌడ్, ఘట్కేసర్ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి:వెంకట్ రెడ్డి

నమస్తే హైదరాబాద్ : :వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్,ఐకెపి,పిఎసిఎస్ ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రోజులు గడుస్తున్నా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కొనుగోళ్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బాల్య మిత్రుడు రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన మిత్రులు .

**10,500 రూపాయల నగదు ఆర్థిక సహాయం.**

**25 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ.**



నమస్తే హైదరాబాద్ : ఊహించని రీతిలో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి బాల్య మిత్రుడి కుటుంబానికి ఆసరాగా నిలిచిన విద్యార్థి మిత్రులు. వివరాలలోకి వెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన చుక్క రాజు గత వారం రోజుల క్రితం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 2008-2009 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూపాయలు 10,500/- నగదును సేకరించి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం , నిత్యావసర వస్తువుల అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు రాజు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతి రాజు(బంగారు రాజు), కొండూరు మహేష్,నోముల గిరిధర్ రెడ్డి,సాగర్ల అశోక్,తోటకూరి శ్రీశైలం,గడ్డం స్వామి,గడ్డం శీను, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా



# ఇరుకునపడ్డ సూర్య సినిమా..



హీరో సూర్య కంగువా సినిమాకి కొత్త కష్టం వచ్చిపడింది. భారీ అంచనాల నడుమ నవంబర్ 14న రిలీజ్‌కి సిద్ధమవుతున్న ఈ ఫాంటసీ యాక్షన్ మూవీకి షాక్ తరలిగింది. నిర్మాత కేఈ జ్ఞానవేల్‌పై సడన్‌గా రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ కోర్టుకి ఎక్కింది. దాంతో రిలీజ్ వాయిదా పడే సూచనలు కనిపిస్తున్నాయి. కంగువా సినిమా నిర్మాత కేఈ జ్ఞానవేల్ తమ దగ్గర 99 కోట్లకి పైగా అప్పు తీసుకున్నాడని.. కానీ ఇందులో రూ.45 కోట్లు ఇంకా చెల్లించాల్సి ఉందని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ తాజాగా మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించింది. తమకి ఇవ్వాల్సిన డబ్బుని పూర్తిగా చెల్లించే వరకూ కంగువా సినిమా రిలీజ్‌ని నిలిపివేయాలని ఆ సంస్థ కోర్టును కోరిందిఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన మద్రాస్ కోర్టు.. వాదనలు వినేందుకు నవంబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. దాంతో సినిమా రిలీజ్ వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే చిత్ర యూనిట్ జోరుగా ప్రచారం చేస్తోంది. సినిమాని సూర్య భుజాలపై వేసుకుని ప్రమోషన్స్ చేస్తున్నారు. దీంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సౌత్‌లోనూ ఈ సినిమాపై మంచి బజ్ ఏర్పడింది. మరోవైపు కంగువా -2 కూడా ఉండబోతోందని ఇప్పటికే సినిమా నిర్మాత కేఈ జ్ఞానవేల్ ప్రకటించేశారు. 2027లో కంగువా సీక్వెల్ రిలీజ్ చేస్తామని వెల్లడించారు. కానీ ఇప్పుడు కంగువా ఫస్ట్ పార్ట్ రిలీజ్‌పైనే సస్పెన్స్ నెలకొంది. ఒకవేళ రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థకి అనుకూలంగా తీర్పు వస్తే నవంబరు 14న థియేటర్లలోకి కంగువా రావడం కష్టమే అన్న చర్చ జరుగుతోంది. మరి రిలీజ్ కష్టాలు తీరి నవంబరు 14న ఈ సినిమా థియేటర్లకి వస్తుందో లేదో చూడాలి.



# మీకు ఆ సమస్య ఉందా..?



ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల చాలామంది ఎసిడిటీ గ్యాస్ సమస్యతో బాధపడుతున్నారు. సమయానికి సరిగా తినకపోయినా, ఎక్కువ తిన్నా.. నూనె పదార్థాలను ఎక్కువగా తీసుకున్నా ఎసిడిటీ సమస్య మరింత పెరుగుతుందని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. ఎసిడిటీ అనేది సాధారణంగా మీరు రాత్రి పడుకునే ముందు ఎక్కువ లేదా భారీ ఆహారం తిన్నప్పుడు సంభవించే ఒక సాధారణ జీర్ణ సమస్య. కానీ, ఆలస్యంగా తినడం, ఆలస్యంగా నిద్రపోవడం ఈ రోజుల్లో అలవాటుగా మారింది.. దీనివల్ల ఈ సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది..అలాంటి పరిస్థితుల్లో ఉదయం నిద్రలేచిన వెంటనే కడుపులో భారం, మంట లేదా పుల్లటి త్రేన్పులు రావడం లాంటివి కనిపిస్తాయి.. ఇలానే ఉంటే ఖాళీ కడుపుతో అరటిపండు తింటే వెంటనే ఉపశమనం కలుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

అసిడిటీ నుంచి ఉపశమనం పొందడానికి ఇలా చేయండి..

అరటిపండు జీర్ణక్రియకు చాలా మేలు చేస్తుంది. అరటిపండ్లు సులభంగా జీర్ణమవుతాయి.. కడుపు గోడలపై రక్షిత పొరను ఏర్పరుస్తాయి.. యాసిడ్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. అలాగే అరటిపండులో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు దరిచేరవు.తినడానికి సరైన మార్గం

ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు అరటిపండ్లు తింటే ఎసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా, అరటిపండును పెరుగు లేదా సలాడ్‌తో కలిపి తినవచ్చు.

అసిడిటీ విషయంలో దీన్ని గుర్తుంచుకోండి

ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు తాగడం వల్ల ఎసిడిటీ తగ్గుతుంది. ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగడం వల్ల ఎసిడిటీ పెరుగుతుంది.. కాబట్టి ఉదయం కొన్ని నిమిషాల పాటు దీనికి దూరంగా ఉండటం మంచిది.

అసిడిటీ నివారణకు చర్యలు

అసిడిటీ సమస్య రాకుండా ఉండాలంటే నిద్రకు కనీసం మూడు గంటల ముందు ఆహారం తీసుకోవడం చాలా మంచిది.. ఇది ముఖ్యమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది ఆహారం జీర్ణం కావడానికి తగినంత సమయం ఇస్తుంది. అలాగే పడుకునే ముందు ఆకలిగా అనిపిస్తే కిచడీ, పప్పు వంటి తేలికపాటి ఆహారాన్ని తినండి. అలాగే, తగినంత నిద్ర పోవాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా.. రాత్రిళ్లు భారీ ఆహారానికి దూరంగా ఉండాలని చెబుతున్నారు.

# మీరు క్రెడిట్ కార్డును ఉపయోగిస్తున్నారా?



ఈ రోజుల్లో క్రెడిట్ కార్డ్ వాడకం చాలా పెరిగింది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు నగరాలతో పాటు గ్రామాలలో కూడా క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. మీరు క్రెడిట్ కార్డ్‌లో ఎక్కువ లావాదేవీలు చేస్తే, ఎక్కువ రివార్డ్ పాయింట్‌లు, క్యాష్‌బ్యాక్ పొందుతారు. అందుకే చాలా మంది తమ క్రెడిట్ కార్డ్‌లను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. అయితే క్రెడిట్ కార్డ్ వాడటంలో చాలా మంది కొన్ని తప్పులు చేస్తుంటారు. క్రెడిట్ కార్డును ఉపయోగించేటప్పుడు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి? ఏ తప్పులు చేయకూడదు? తెలుసుకుందాం..క్రెడిట్ కార్డుతో ఎప్పుడూ నగదు తీసుకోకండి:

మీరు క్రెడిట్ కార్డ్ ద్వారా ఏటీఎం నుండి డబ్బు తీసుకోవచ్చు. ఇది చాలా మంచి సదుపాయం అని బ్యాంకు చెబుతోంది. కానీ మీరు క్రెడిట్ కార్డ్ సహాయంతో %ూవీ% నుండి డబ్బు విత్ డ్రా చేసుకుంటే, మొదటి రోజు నుండే 2.5 నుండి 3.5 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తారు. అంటే మీరు విత్‌డ్రా చేసుకునే డబ్బుపై సంవత్సరానికి 30 నుంచి 42 శాతం వడ్డీని వసూలు చేయవచ్చు. క్రెడిట్ కార్డ్ ద్వారా షాపింగ్ బిల్లును చెల్లించడానికి మీకు ఒక నెల సమయం ఇస్తారు. కానీ ఈ సమయం తర్వాత మీరు గడువు తేదీ ముగిసినప్పుడు వడ్డీని చెల్లించాలి. మరోవైపు, మీరు క్రెడిట్ కార్డ్ సహాయంతో విత్‌డ్రా చేసుకునే డబ్బుపై మొదటి రోజు నుంచే వడ్డీని చెల్లించాలి.విదేశాల్లో కూడా క్రెడిట్ కార్డులను ఉపయోగించవచ్చు. చాలా మంది క్రెడిట్ కార్డ్ ఈ ఫీచర్ చాలా మంచిదని భావిస్తారు. అయితే క్రెడిట్ కార్డు ద్వారా విదేశాల్లో బిల్లు చెల్లిస్తే ట్రాన్సిషన్ ఛార్జీ చెల్లించాలి. మీరు విదేశాల్లో క్రెడిట్ కార్డుకు బదులుగా ప్రీపెయిడ్ కార్డును ఉపయోగించాలి.

బ్యాలెన్స్ బదిలీల కోసం.. అనేక క్రెడిట్ కార్డులు బ్యాలెన్స్ బదిలీ ఎంపికను అందిస్తాయి. ఈ ఫీచర్ సహాయంతో మీరు ఒక క్రెడిట్ కార్డ్ బిల్లును మరొక క్రెడిట్ కార్డ్ సహాయంతో చెల్లించవచ్చు. కానీ ఈ బ్యాలెన్స్ బదిలీ సౌకర్యం ఉచితం కాదు. ఈ ఫీచర్ కోసం బ్యాంక్ రుసుము వసూలు చేస్తుంది. ఇది మీకు భారీ నష్టాలను కలిగిస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో బ్యాలెన్స్ బదిలీ ఎంపికను ఉపయోగించడంలో ఎటువంటి సమస్య లేదు. కానీ మీరు ఈ ఫీచర్‌ని ఉపయోగించిన ప్రతిసారీ మీరు రుసుముగా చాలా డబ్బు చెల్లించవలసి ఉంటుంది.

# భారత క్రికెట్ చరిత్రలోనే అత్యంత చెత్త ఏడాది ఏదో తెలుసా?

గత కొన్నేళ్లుగా టెస్టు ఫార్మాట్‌లో టీమిండియా ఆధిపత్యం కొనసాగిస్తోంది. కానీ 2024లో టీమ్ ఇండియా ప్రదర్శన అంచనాల కంటే దారుణంగా ఉంది. భారత జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో ఈ ఏడాది చివరి టెస్టు సిరీస్ ఆడింది. అయితే ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు చాలా అవమానకరమైన ప్రదర్శన కనబరిచారు. భారత జట్టు 3 మ్యాచ్‌ల్లో ఒక్కటి కూడా గెలవలేక క్లీన్ స్వీప్ చేసింది. న్యూజిలాండ్ భారత్‌కు వచ్చి టెస్టు సిరీస్‌ను గెలవడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. దీంతో 55 ఏళ్ల తర్వాత భారత్‌లో ఇంత దారుణమైన పరిస్థితి కనిపించింది.భారత క్రికెట్ చరిత్రలో అత్యంత చెత్త సంవత్సరం..

ఈ ఏడాది స్వదేశంలో టీమిండియా మూడు టెస్టుల సిరీస్‌లు ఆడింది. ఈ ఏడాది తొలి టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడింది. తొలి మ్యాచ్‌లో 28 పరుగుల తేడాతో ఓడిపోయిన భారత జట్టు 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో 2 టెస్టు మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. కానీ, న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్ ఇండియాకు ఏదీ అనుకూలంగా లేకపోవడంతో క్లీన్‌స్వీప్‌ను ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఈ ఏడాది స్వదేశంలో టీమ్ ఇండియా మొత్తం 4 టెస్ట్ మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇది చాలా షాకింగ్ ఫిగర్. భారత క్రికెట్ చరిత్రలో టీం ఇండియా స్వదేశంలో ఏడాది వ్యవధిలో 4 టెస్టు మ్యాచ్‌లు ఓడిపోవడం ఇది రెండోసారి మాత్రమే. ఇంతకుముందు, 1969లో భారత జట్టుతో ఇలాగే జరిగింది. అప్పుడు కూడా ఆ సంవత్సరంలో భారత జట్టు మొత్తం 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అంటే, 55 ఏళ్ల తర్వాత టీమిండియాకు స్వదేశంలో అలాంటి పరిస్థితి కనిపించింది. ఇది భారత ఆటగాళ్లతో పాటు అభిమానులు కూడా ఎక్కువ కాలం మరిచిపోలేరు.

కెరీర్‌లోనే అత్యంత దారుణమైన ఓటమి: రోహిత్

భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఈ నిరాశాజనక ఓటమిని తన కెరీర్‌లో చెత్త దశగా అభివర్ణించాడు. టెస్ట్ సిరీస్‌లో ఓటమికి పూర్తి బాధ్యత వహించాడు. మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో రోహిత్ మాట్లాడుతూ, 'ఇలాంటి ప్రదర్శన నా కెరీర్‌లో చెత్త దశ అవుతుంది. దానికి పూర్తి బాధ్యత వహిస్తాను. సిరీస్ కోల్పోయిన వాస్తవాన్ని జీర్ణించుకోవడం కష్టం. సిరీస్ ఓడిపోవడం, టెస్టు మ్యాచ్ ఓడిపోవడం అంత ఈజీ కాదు. ఇది జీర్ణించుకోవడం అంత తేలికైన విషయం కాదు. మేం మా అత్యుత్తమ క్రికెట్ ఆడలేదు. మొత్తం సిరీస్‌లో న్యూజిలాండ్ మెరుగైన ప్రదర్శన చేసింది. ఎన్నో తప్పులు చేశాం. కెప్టెన్‌గా, బ్యాటింగ్‌లో కూడా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయాను. జట్టుగా మేమిద్దరం కలిసి మంచి ప్రదర్శన చేయడంలో విఫలమయ్యాం అంటూ చెప్పుకొచ్చాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..